01ATP19F_01ATP19F.qxd 19-05-2024 PM 10:46 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 20 మే 2024 పేజీలు : 04

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ..కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు

- జిల్లా నూతన ఎస్పీగా గౌతమిశాలి పదవీ బాధ్యతల స్వీకరణ
- మీడియాతో మాట్లాడిన గౌతమిశాలి
- అనంతరం జెఎన్‌టియులోని స్ట్రాంగ్ రూంల భద్రతను పరిశీలించి బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ

ఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న గౌతమి శాలి, ఎస్పీకి గౌరవ వందనం చేస్తున్న జిల్లా పోలీసులు

అనంతపురం, మే 19 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ.. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు చేపడతామని జిల్లా నూతన ఎస్పీ గౌతమిశాలి పేర్కొన్నారు. జిల్లా నూతన ఎస్పీగా ఆమె ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ చేంబర్‌లో పదవీ బాధ్యతల స్వీకరించారు. అనంతరం ఎస్పీ కాన్ఫరెన్స్ హాలులో మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో ప్రశాంతత లోపించకుండా శాంతిభద్రతలను పరిరక్షించడానికి కార్యచరణ ప్రణాళికలతో ముందుకెళ్తామన్నారు. అన్ని రకాల ప్రజల సహకారం తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో మాట్లాడి మెరుగైన పోలీసింగ్‌కు కృషి చేస్తామన్నారు. సెన్సిటివ్ గ్రామాలు, బౌండోవర్లు.. ఇలా ఏదైనా చట్టపరంగా ముందుకెళ్తామన్నారు. ఎన్నికల నియమ నిబంధనల మేరకు స్ట్రాంగు రూంల వద్ద పరిష్ట మూడంచెల భద్రత కొనసాగుతోందని, కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా కూడా ఎలాంటి హింస, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

మూడంచెల భద్రతను మరింత బలోపేతం చేయండి : స్థానిక జెఎన్‌టియు స్ట్రాంగ్ రూంల భద్రతను ఎస్పీ గౌతమిశాలి పరిశీలించారు. కేరళ సాయుధ స్పెషల్ పోలీసులు, ఏఆర్ సాయుధ పోలీసులు, సివిల్ పోలీసులు మూడంచెల భద్రత నిర్వహిస్తుంటాన్ని సమీక్షించి మరింత బలోపేతం చేయాలన్నారు. పార్కింగ్ స్థలాన్ని స్ట్రాంగ్ రూంలకు దూరంగా ఏర్పాటు చేయాలని, అన్ని గేట్లలోను సిబ్బందిని బందోబస్తుకు నియమించాలని సూచించారు. కౌంటింగు రోజున తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అవాంఛనీయ ఘటనలకు, హింసకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీతోపాటు అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి (ఏఆర్), అనంతపురం డిఎస్పీ టివివి.ప్రతాప్, ఏఆర్ డిఎస్పీ మునిరాజ, సిఐలు జాకీర్ హుస్సేన్, ఇందిర, రెడ్డప్ప, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిలో ఆహార కొరతతో పోలీసుల పడరాని పాట్లు

- పోలీసు బలగాలను తాడిపత్రికి భారీగా రప్పించిన ఉన్నతాధికారులు

తాడిపత్రిలో పహారా కాస్తున్న పోలీసులు

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రిలో శాంతిభద్రతలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పోలీసులను ఉన్నతాధికారులు రంగంలోకి దింపారు. అడుగడుగునా పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బృందాలు డేగ కన్నుతో పరిశీలిస్తున్నాయి. అయితే ప్రత్యేక పోలీసు ప్రత్యేక పోలీసు బృందాలు, ఇతర ప్రాంతం నుంచి బందోబస్తుకి వచ్చిన పోలీసులు ఆహారం దొరక్క, సరిగా సరఫరా చేయక అనేక తిప్పలు పడుతున్నట్లు తెలియవచ్చింది. తమ బాధను ఎవరికి చెప్పుకోలేక పోలీసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఎ న్నికల కమిషన్ తీసుకున్న చర్యల వల్ల తాడిపత్రి డిఎస్పీ రంగయ్య పట్టణ సిఐ మురళీకృష్ణ సస్పెండ్ కావడంతో ఆహారం అందించేవారు ఇతర ప్రాంతాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. వైఎస్ఆర్‌సిపి, టిడిపి పార్టీలకు చెందిన నాయకులు కూడా తాడిపత్రి పట్టణంలో లేకపోవడంతో పోలీస్ సిబ్బందిని పరోక్షంగా ఆదుకునేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో తాడిపత్రి లో ఆహారం సవరైన వసతులు లేక ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. తాడిపత్రిలో ఎన్నికల తర్వాత జరిగిన అల్లర్లను అరికట్టుకునేందుకు రాయలసీమ జిల్లాల నుంచి పోలీసు అధికారులు సిబ్బందిని పెద్ద ఎత్తున రప్పించారు. వారితోపాటు తొమ్మిది కంపెనీల ఏపి ఎస్పీ ఫోర్స్ బిఎస్ఎఫ్ ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు ఒక్కొక్క కంపెనీ చొప్పున తాడిపత్రికి వచ్చాయి. 2వేల మంది పోలీస్ సిబ్బంది తాడిపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. డిఎస్పీ గంగయ్య తాడిపత్రి టౌన్ సిఐ మురళీకృష్ణపై ఎన్నికల అధికారులు సస్పెన్షన్‌వేటు వేయడం తో ఆ స్థానాల్లో ఇన్‌చార్జ్‌లుగా ఇంత వరకు ఎవరిని నియమించలేదు. అధికారులు ఇరువురు సస్పెన్షన్ కాక మునుపు పట్టణ పోలీసు స్టేషన్‌లో వంట మనుషులు ఏర్పాటు చేసి సరైన సమయానికి ఆహారం అందించేవారు. ప్రస్తుతం వారు సస్పెండ్ కావడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అధికారులకు సిబ్బందికి ఆహారం ఇవ్వడంలో అధికారులు విఫలం అవుతున్నారు. తాడిపర్తఇ చుట్టుపక్కల ప్రాంతాలలో కొత్తవారు పట్టణంలోకి రాకుండా పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. వారికి నీరు ఆహారంలేక పడుతున్న బాధలు వర్ణనాతీతం. మరొకవైపు అల్లర్లకు సంబంధించిన కేసులలో వైఎస్ఆర్‌సిపి, టిడిపి నాయకులు తమమును అరెస్టు చేస్తారని ఉద్దేశ్యంతో తాడిపత్రి వదిలి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కొంత మంది పోలీసు సిబ్బంది తమకు భోజనం పెట్టాలని ప్రజలను అడగడం చూపర్లను కలచివేస్తోంది. తాడిపత్రి ప్రాంతంలో శాంతి భద్రతలు అదుపు కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు సిబ్బంది పడుతున్న అవస్థలను చూసి కొంతమంది ఆహారం అందిస్తున్నారు. తాడిపత్రిలో శాంతిబద్రతలు ఎప్పుడూ అదుపులోకి వస్తాయో తాము ఎప్పుడూ తమ ప్రాంతాలకు వెళ్తామా అని పోలీసు అధికారులు సిబ్బంది ఎదురుచూస్తున్నారు. ఆహ్యారం కోసం ఇబ్బందులు పడుతున్నామని ఉన్నతాధజకారులకు తెలిసేప్తే తమపై వేటు వేస్తారేమోనని కొంత మంది పోలీస్ సిబ్బంది తమ పేర్లు కానీ ఫోటులు కానీ చెప్పవద్దంటూ మీడియా ముందు వాపోయారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై సీరియస్‌గా దృష్టి సారించి సిబ్బందికి ఆహార కొరత సౌకర్యాలు కల్పించాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

దర్యాప్తులో వడివడి.. బాధ్యుల్లో అలజడి..!

- తాడిపత్రిలో ఏమి జరుగుతోంది..? - బాధ్యులైన కీలకనేతలెక్కడ..?

పట్టణ పోలీసు స్టేషన్‌లో విచారిస్తున్న సిట్ అధికారులు , సిట్ అధికారులను కలవడానికి వచ్చిన ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

తాడిపత్రి, మే 19, ప్రభాతవార్త:

పోలింగ్ అనంతరం తాడిపత్రిలో తలెత్తిన అల్లర్లకు కారణలేంటి ? అసలు తాడిపత్రిలో ఏమి జరుగుతోంది ? కేసు నమోదు చేసినా బాధ్యులైన కీలక నేతల అరెస్టులో జాప్యమెందుకు ?ఎక్కడో అజ్ఞాతంలో ఉన్న నేతల అరెస్టుకు ప్రత్యేక బృందాలు ఎందుకు ఏర్పాటు చేసుకోలేదంటూ ప్రత్యేక దర్యాప్తు బృందం స్థానిక పోలీసు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించింది. తాడిపత్రిలో పోలింగ్ రోజు, మరుసటి రోజు జరిగిన దాడులు, ప్రతిదాడులకు సంబంధించి పోలీసులు ఏడు కేసులు నమోదు చేశారు. అదనపు బలగాలు రావడంతో నియోజకవర్గం మొత్తం పోలీసుల ఆధీనంలోకి తీసుకోవడంతో శాంతిభద్రతలు అదుపులోకివచ్చాయి.

అల్లర్లు జరిగిన రోజు శాంతి భద్రతలు కాపాడటంలో విఫలమైన పోలీసులు, హింసను అరికట్టలేకపోవడానికి గల కారణాలు, పోలీసు శాఖలో ఓ వర్గానికి సహకరిస్తూ దాడులను ప్రోత్సహించిన ఇంటి దొంగలపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) శనివారం రాత్రి నుంచి విచారణ మొదలు పెట్టింది. దీంతో అటు పోలీసు అధికారుల్లోనూ, ఇటు కేసుల్లో ఉన్న బాధ్యుల్లోనూ అలజడి ప్రారంభమైంది.

:తాడిపత్రిలో ఏమి జరుగుతోంది..!

పోలింగ్ రోజు ఓంశాంతి కాలనీ, పాతకోట ప్రాంతాల్లోనూ, పోలింగ్ మరుసటి రోజు రాగితోటపాళెంలో అల్లర్లకు దారితీసిన పరిస్థితులను సిట్ అధికారులు క్షేత్ర స్తాయికి వెళ్లి పరిశీలించారు. తాడిపత్రి పట్టణ పోలీసు స్టేషన్‌లో అల్లర్లకు సంబంధించి నమోదైన కేసుల వివరాలను సేకరించారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇళ్లను, ఆ రోజు అల్లర్లకు వేదికగా మారిన ప్రభుత్వ కళాశాల మైదానాన్ని పరిశీంచి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ అల్లర్లకు కారకులైన కీలక నేతలను అరెస్టుచేసి దర్యాప్తు వేగవంతం చేయాలని స్థానిక పోలీసులకు సూచించినట్లు తెలుస్తోంది. తాడిపత్రి రూరల్ పోలీసు స్టేషన్‌లో ఉన్న సిట్ అధికారులను ఎమ్మెల్యే సతీమణి రమాదేవి కలిసి ఏఎస్పీ రామకృష్ణ ఏకపక్షంగా వ్యవహరించిన తీరును, పోలీసులు తమ ఇంటిలోని సామగ్రిని ఎలా ధ్వంసం చేసింది వివరించారు. ఈ కేసుకు సంబంధించి బాధ్యులైన వారినే అరెస్టు చేయాలని, అనవసరంగా ఇతరుల జోలికి వెళ్లవద్దని కూడా సిట్ అధికారులు సూచించినట్లు చెబుతున్నారు.

:అల్లర్లకు బాధ్యులైన వారిపై కేసులు

తాడిపత్రిలో అల్లర్లకు బాధ్యులైన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి బాధ్యులైన వారిని గుర్తించే పనిలో పడ్డారు. తాడిపత్రి పట్టణం, తాడిపత్రి రూరల్, యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, యల్లనూరు, పుట్లూరు మండలాల్లో ఘర్షణల్లో పాల్గొన్న వారిని గుర్తించి అరెస్టు చేయడంలో నిమగ్నమయ్యారు. అల్లర్లు జరిగి అయిదు రోజులు పూర్తయినా కీలకనేతల అరెస్టులో పెద్దగా దృష్టిసారించని పోలీసులు ఇప్పుడు జూలు విదిల్చేపనిలో పడ్డారు. ఘటన జరిగిన రోజు అందుబాటులో ఉన్న సీసీ కెమెరాలు, వివిధ వర్గాల వారు ఘటనలు జరిగిన సమయంలో సెల్‌ఫోన్లలో తీసిన చిత్రాలు, వీడియోలులను సేకరించి వాటి ఆధారంగా బాధ్యులను గుర్తిస్తున్నారు.దీంతో తాడిపత్రి నియోజకవర్గంలోని తెదేపా, వైకాపా కీలకనేతలందరూ గ్రామాలను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. అల్లర్ల సందర్భంగా తాడిపత్రికి వెళ్లకుండా గ్రామాల్లోనే ఉన్నవారు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లి తల దాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఓట్ల లెక్కింపు వరకు తప్పించుకుంటే ఆ తర్వాత పరిస్థితులను బట్టి లొంగిపోవాలనే యోచనలో ఎక్కువ మంది ఉన్నారు. యాడికి మండలానికి చెందిన ఓ తెదేపా నాయకుడు, రాయలచెరువుకు చెందిన ఓ జేసీ అనుచరుడు ఎన్నికల ముందు పోలీసులు చేపట్టిన తాడిపత్రి సబ్ డివిజన్‌కు సంబంధించిన బైండోవరు జాబితాను సామాజిక మాధ్యమాల్లో పెట్టి ఇదే నిందితుల జాబితా అని, అరెస్టు చేయబోయేది వీరినే అని అందరినీ బేంబేలెత్తిస్తుండటం గమనార్హం. అల్లర్లతో సంబంధం లేనివారు ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, అలాంటి వారిని అరెస్టు చేయమని పోలీసు అధికారులు ఓ ప్రకటన ఇస్తే దైనందిన జీవితంలోకి వస్తామని అల్లర్లతో ఎలాంటి సంబంధం లేని అజ్ఞాతవాసులు చెబుతున్నారు.

ఎమ్మెల్యే ఇంటివద్ద పోలీసుల నియంత్రణ , సంఘటనలు జరిగిన తీరుపై స్థానిక పోలీసులతో చర్చిస్తున్న సిట్ అధికారులు

తాడిపత్రిలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి

- ఎస్పీ గౌతమి శాలి - తాడిపత్రిలో పర్యటించిన డిఐజి, ఎస్పీలు

మాట్లాడుతున్న ఎస్పీ గౌతమి శాలి

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ఎస్పీగా చార్జ్ తీసుకున్న గౌతమిశాలి తాడిపత్రి పట్టనానికి ఆదివారం వెళ్లారు. అనంతపురం రేంజ్ డిఐజి హిమాంసి కలిసి తాడిపత్రిలో జరిగిన సంఘటలపై అనంతపురం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా స్తానిక పోలీస్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తాడిపత్రి ప్రజలు శాంతియుతంగా ఉండాలన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ తర్వాత జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తాడిపత్రిలో అల్లర్లు జరగకుండా ఉండేందుకు ఏపి ఎస్పీ ఫోర్స్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, బిఎస్ఎఫ్ ఫోర్స్ అందుబాటులో న్నాయన్నారు. తాడిపత్రి అదనంగా ఫోర్సు రప్పించడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు.

నేటి నుంచి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

-నేడు ఆమిద్యాల నుండి పెన్నహోబిళం చేరనున్న ఉత్సవ విగ్రహాలు
- రేపు ధ్వజారోహణం, రాత్రి లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలోని లక్ష్మినరసింహస్వామి ఆలయ సమూహం

ఉరవకొండ, మే 19 ప్రభాతవార్త

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం వైశాఖ శుద్ధ ద్వాదశి సోమవారం (నేటి) నుండి ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈనెల 31వ తేదీ వరకు 12 రోజులపాటు జరుగనున్న బ్రహోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోగల పెన్నోబిలేసుని ఆలయంలో ఆనవాయితీ ప్రకారం భద్రపర్చిన శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను మేళతాళాల మధ్య ఆలయానికి చేర్చనున్నారు. ఉదయం స్వస్తివాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, కలశస్థాపన, మహా మంగళహారతి కార్యక్రమాలు జరుగనున్నాయి. 21న త్రయోదశి మంగళవారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి ప్రాకారోత్సవం జరుగనుంది. 22న చతుర్ధశి బుధవారం ఉదయం సింహవాహనోత్సవం, రాత్రి చంద్రప్రభ వాహనోత్సవం జరుగనుంది. 23న పౌర్ణమి గురువారం ఉదయం గోవాహనోత్సవం, రాత్రి శేషవాహనోత్సవం జరుగనుంది. 24న పాడ్యమి శుక్రవారం ఉదయం హంస వాహనోత్సవం, 25న విదియ శనివారం రాత్రి హనుమంత వాహనోత్సవం, 26న తదియ ఆదివారం రాత్రి గరుడ వాహనోత్సవం అనంతరం కళ్యాణోత్సవం జరుగనుంది. 27న చవితి సోమవారం ఉదయం సూర్యప్రభ వాహనోత్సవం, రాత్రి ఐరావత వాహనోత్సవం జరుగనుంది. 28న పంచమి మంగళవారం ఉదయం మడుగుతేరు, సాయంత్రం బ్రహ్మ రథోత్సవం జరుగనుంది. 29న షష్ఠి బుధవారం రాత్రి అశ్వవాహనోత్సవం, 30న సప్తమి గురువారం ఉదయం వసంతోత్సవం, రాత్రి ధ్వజా అవరోహణ కార్యక్రమం జరుగనుంది. 31న అష్టమి శుక్రవారం శ్రీవారి ఉత్సవమూర్తులు ఆమిద్యాల గ్రామానికి తరలివెళ్లడంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

క్షేత్రంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఉగ్రనరసింహుడు, ప్రహ్లాడుడు, హిరణ్యకసిపుడి భారీ విగ్రహాలు

లక్ష్మినరసింహస్వామి మూలవిరాట్

ఆలయం తూర్పు ద్వారం మెట్ల మార్గం దృశ్యం

02ATP27_02ATP27.qxd 19-05-2024 PM 10:42 Page 1

ఘనంగా బసవజయంతి వేడుకలు..

స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాపు

రాయదుర్గం, మే 19 ప్రభాతవార్త:

పట్టణంలోని కోటలో ఉన్న శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ఆదివారం జంగమ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బసవ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామికి ఉదయాన్నే గంగాబిషేకం, పంచామృతాబిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి, నైవేద్యం తదితర ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం సాయంకాలం 6గంటలకు స్వామివారిని ప్రత్యేకంగా లంకరించిన వాహనం పై ఉంచి భారీ ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపులో డబ్బు వాయిద్యాలు, మేళతాళాలు నడుమ దుర్గం ప్రధాన రహదారుల్లో సాగింది ఈ వేడుకల్లో రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగమ లింగాయత్ కమిటి సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దాం... సీపీఎం

నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

రాయదుర్గం, మే 19 ప్రభాతవార్త:

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ప్రతిఒక్కరు కొనసాగిద్దామని సీపీఎం జిల్లాన్ల కమిటి సభ్యులు బి. మల్లికార్జున పేర్కొన్నారు. ఆదివారం సీపీఎం పార్టీ అగ్ర నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సమైఖ్యాంధ్ర భవనంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు బి.మల్లికార్జున ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి సుందరయ్య చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల సాధనకు నిరంతరం పార్టీ నాయకత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అదే విధంగా సుందరయ్య గొప్ప పార్లమెంటేరియన్ అని 17సంవత్సరాలు ఎమ్మెల్యేగా, ఐదు సంవత్సరాలు ఎంపిగా శాసనసభకు పార్లమెంటుకు సైకిల్ మీ వెళ్లిన గొప్ప మహనీయ ప్రజా నాయకుడన్నారు. ప్రధాన మంత్రి వరకు సైతం ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కార్మికుల సమస్యలకు సంబంధించిన ఫైళ్లను సైకిల్ కట్టుకుని వెళ్లేవారని, శాసనసభలో గానీ, పార్లమెంటులో గానీ, ప్రజా ప్రతినిధులు ఏ రకంగా ఉండాలో దానికి ఆదర్శంగా పుచ్చలపల్లి సుందరయ్య నిలిచారని తెలిపారు. కొన్ని రాష్ట్రాలకు ఫలితమైన సీపీఎం పార్టీని దేశవ్యాప్తంగా విసిరింపజేయడంలో ప్రముఖ పాత్ర పోషించాడని తెలిపారు. ప్రజల చేతికి అధికారం రావాలంటే పంచాయితీ వ్యవస్థ బలపడాలని చెప్పిన వ్యక్తి సుందరయ్య అని, ఎన్నికల వ్యవస్థ న్యాయవ్యవస్థ ఎలా పనిచేయాలో, మెరుగైన ఆధునిక విద్య, వైద్య సుదపాయాలు ఎలా ఉండాలో నిర్ధష్టంగా చెప్పిన వ్యక్తి అన్నారు. నేటి ప్రజా ప్రతినిధులు అందరూ సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని, సిపిఎం పార్టీ నాయకత్వం యావత్తు సుందరయ్య మరణం వరకు ఆయన ఆచరించిన ఆశయాల సాధనకై నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్. నాగరాజు, పట్టణ నాయకులు మధు, తిమ్మరాజు, ఆంజి, శంకర్, రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ, నాయకులు నాగ, రామాంజి, ఓబుళేషు, బాబు తదితరులు పాల్గొన్నారు.

బర్రెలపై విష ప్రయోగం

విషయ ప్రయోగం వల్ల చనిపోయిన బర్రెలు

శెట్టూరు, మే 19 ప్రభాతవార్త

మండలం లక్కుంపల్లి గ్రామ పంచాయితీ, వైఎస్ఆర్సిపి నాయకుడు శెట్టూరు మండల వైస్ ఎంపిపి వడ్డే ముత్యాలప్పకు చెందిన మూడు బర్రెలపై గుర్తు తెలియని వ్యక్తులు విషప్రయోగం చేసినందున మూడు బర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దినచర్యలో భాగంగా ఆదివారం ఉదయం బర్రెల కాపరి బర్రెల దగ్గరకు వెళ్లి చూసేసరికి 3 బర్రెలు మృతి చెంది విగాధ జీవిగా పడి ఉ న్నాయి. దానిని గమనించిన కాపరి వెంటనే తన యజమాని వడ్డే ముత్యాలప్ప జరిగిన విషయాన్ని తెలియజేశారు. అక్కడికి చేరుకున్న, యజమాని చూసేసరికి మూడు బర్రెలు మృతి చెంది ఉన్నాయి. వెంటనే స్థానిక గోపాలమిత్ర డాక్టర్‌కి విషయం తెలియజేశారు. కానీ ఈ వచ్చి చూసేసరికి మూగ జీవాలు మృతిచెందినయని నిర్ధారించారు. మృతి చెందిన మూడు బర్రెల సుమారుగా 1,50,000 విలువ చేస్తాయని యజమాని తెలియజేశారు. దీనిపై తాను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి మూగ జీవాలపై ఇంతటి దుశ్శర్యకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

దేవాలయం నిర్మాణంకు విరాళం వితరణ

విరాళం అందిస్తున్న వైకాపా కన్వీనర్ ఎం.వన్నూరు స్వామి

డి.హీరేహాళ్, మే 19 ప్రభాతవార్త:

ఆంజినేయస్వామి దేవాలయ నిర్మాణంకు విరాలం వితరణ చేసిన మండల వైకాపా కన్వీనర్ ఎం.వన్నూరుస్వామి. డి.హీరేహాళ్ మండల పరిధిలోని తిమ్మలాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజినేయస్వామి దేవాలయం నిర్మాణం కోసం ఆయన ఆదివారం తన వంతు ప్రయత్నంగా రూ.20వేలు విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంతరెడ్డి, జిల్లా వైసీపీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు శ్రీ బసవరాజు, బొజ్జప్ప, నాగిరెడ్డి, జయరామ్‌రెడ్డి, రవిగౌడ, రామాంజినేయులు, ఆంజినేయులు, రాజేష్, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశరణుబసవేశ్వర జయంతి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిద్ధరబెట్ట పీఠాధిపతి, తదితరులు

హిందూపురం టౌన్, మే 19 ప్రభాతవార్త

హిందూపురం వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీశరణు బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్ధరబెట్ట పీఠాధిపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 12వ శతాబ్దంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన శ్రీశరణుబసవేశ్వరుడు ఆనాడే మహామంత్రిగా ఉన్నప్పటికి సమాజంలో కులమతాలు, అసమానతలను రూపుమాపేందుకు సమ సమాజ స్థాపన కోసం మంత్రి పదవిని వదిలేసి లింగాయత్ ధర్మాన్ని స్థాపించాడని, కులాంతర, మతాంతర వివాహాలు జరిపించి వితంతువులకు కూడా పెళ్లిళ్లు చేశాడని, మానవులంతా ఒకటేనని చాటి చెప్పి అంబేద్కర్, వీరేశలింగం పంతులకు స్ఫూర్తినిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వీరభద్రప్ప, సంపత్, సంజయ్, ఉమేష్, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీతకు సన్మానం

శ్రీధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, మే 19 ప్రభాతవార్త

ఈ నెల 9వతేదీన రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న హిందూపురం పట్టణ వాసి శ్రీధర్‌కు ఆదివారం పట్టణంలోని ఓ కళ్యాణమండపంలో సంఘ పరివార్ ఆధ్వర్యంలో సన్మానసభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విహెచ్‌పి రాఘవులు మాట్లాడుతూ శ్రీధర్ తనకున్న అంగవైకల్యాన్ని మనోబలంతో జయించి ఉన్నత శిఖరాలు అందుకున్నారన్నారు. ప్రస్తుతం బెంగుళూరులోని చాణక్య విశ్వవిద్యాలయంకు చాన్సలర్‌గా వున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా గౌరవాధ్యక్షులు చారుకీర్తి, బిజెపి నాయకులు రమేస్‌రెడ్డి, బైసాని రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

హిందువులంతా ఐఖ్యంగా ముందుకెళ్లాలి

- విహెచ్‌పి దేవరెడ్డిపల్లి రాజేష్

సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్‌పి దేవరెడ్డిపల్లి రాజేష్

కణేకల్లు, మే 19 ప్రభాతవార్త:

హిందువులంతా కలిసికట్టుగా ఏకమై ఐఖ్యంగా ఉండాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు రామ్మూర్తి, దేవరెడ్డిపల్లి రాజేష్, బజరంగ్దళ్ రవి అన్నారు. కణేకల్లు శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయంనందు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ

సమా వేశానికి హాజరైన ప్రజలు

సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు అనగా భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరూ హిందువులే అని అన్నారు. హిందువు అనేది మతముకాదు మన జీవిత జీవన విధానం అన్నారు. అఖండ భారతదేశంలో జీవిస్తున్న ప్రజానీకులు ప్రజలు వివిధ అలవాటులో ఆచారాలతో కట్టుబాట్లతో నివసిస్తూ ఉంటారు వారి కట్టుబాటులని కూడా మనమందరం గౌవించాలి అన్నారు. కానీ నేటి తరంలో దేశ విద్రోహ శక్తులు కులాల మీద మతాల మీద మనుషులు మీద విషము కక్కుతూ మన భారతీయ అన్నదమ్ముల్లో లోనే మనకి గొడవలు పెడుతూ అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. గ్రామీణ స్థాయి నుండి విశ్వహిందూ పరిషత్తు సేవాదల్ సంఘాలను ఏర్పాటు చేసి భారతీయుల ఐఖ్యత చాటాలన్నారు. ప్రతి వారం ఇంకొకసారి సమావేశం ఏర్పాటు చేసి విశ్వహిందూ పరిషత్తు పెద్దలు చేసిన చూపిన సలహాలను మార్గదర్శలను సమావేశంలో చర్చించి ముందుకెళ్లాలన్నారు. యువకులు కోసం బజరంగదళ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హిందూ ధర్మం మన సంస్కృతి సంప్రదాయాలను మన పిల్లలకు ఎలా అలవర్చాలి, పెద్దలతో ఎలా నడుచుకోవాలి అన్నదానిపై వ్యవస్థ నిర్మాణం పై శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రవిస్వామి, మీసాల రవి, దత్త తిప్పేస్వామి, లిటిల్ ఏంజిల్ శ్రీనివాసులు వేణుస్వామి, పెరమళ్లు, మురళీకృష్ణ, కళాంజలి మురళి, పెండేకల్లు నాగరాజు, మంజునాథ, హిందూ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం విశ్వహిందూ సేవా సంఘం కమిటి ఏర్పాటు చేశారు.

పోలింగ్ ముగిసింది.. బెట్టింగ్ జరుగుతోంది

అగళి, మే 19 ప్రభాతవార్త

రా ష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసి దాదాపు వారం రోజులు గడుస్తోంది. జూన్ 4వ తేది ఫలితాలు వెలువడనున్నాయి. ఇప్పుడు జోరుగా బెట్టింగ్ కొనసాగుతోంది. కూటమి గెలుస్తుందని, వైఎస్ఆర్‌సిపి మళ్లీ అధికారంలోకి వస్తుందని ఊపందుకోవడంతోపాటు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయవం సాధిస్తుందని, వైఎస్ఆర్‌సిపి విజయవం సాధిస్తోందని మరోపక్క బెట్టిం జరుగుతోంది. మెజార్టీ రీత్య కూడా బెట్టింగ్ జరుగుతోంది. పలితాలు వెలువడటం ఆలస్యం కావడం, ఈ మధ్యలో వైఎస్ఆర్‌సిపి విజయం సాధిస్తుందని బెట్టింగ్ కట్టడంతోపాటు జిల్లాలో పార్టీల వారీగా ఇన్ని సీట్లు వస్తాయని, మెజార్టీ వస్తుందని, ఆ విధంగా కూడా బెట్టింగ్ కొనసాగుతోంది. ఈ ఉత్కంఠకు తెర పడాలంటే జూన్ 4 వరకు వేచిచూడాల్సిందే.

పల్లకి ఉత్సవం వాహనంలో దర్శనమిచ్చిన చెన్నకేశవస్వామి

రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, మే 19 ప్రభాతవార్త

పట్టణంలోని బ్రహ్మణ వీధిలోగల శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవా వేడుకలు ఈ నెల 15వ తేది నుంచి 25 వరకు (11రోజులు) ఆలయ ఈవో వెంకటేశులు, ఉభయ దాతలు, అర్చకులు,రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం, సభ్యులు ద్వారా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వేడుకల్లో 5వ రోజు ఆదివారం ఉదయం అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్ వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ సప్వామివారికి తొలి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ఉదయం పల్లకి ఉత్సవ వాహనం, సాయంత్రం కళ్యాణోత్సవమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారు పల్లకి ఉత్సవ వాహనంలో ఆశీనులైన స్వామి వారిని రథోత్సవ కమిటీ ఉభయ దాతలు, భక్తాదులు రతాన్ని లాగి ప్రారంభించారు. పట్టణంలోని భక్తాదులకు ఆయా వాహనాల ద్వారా ఉదయము, చెన్నకేశవస్వామి దర్శనమిచ్చారు. ఉభయ దాతలుగా కీర్తిశేషులు చెన్నకేశవులు కుమారుడు ప్రసాద్, కీర్తిశేషులు సోలిగాళ్ల బాలకృష్ణ జ్ఞాపకార్థం కుమారుడు సోలిగాళ్ల వెంకటేషులు వ్యవహరించారు. ఉభయ దాతలుగా వ్యవహరించారు. అదే విధంగా సాయంత్రం జరిగిన కళ్యాణోత్సవానికి ఉభయ దాతలుగా గజ నాణ్య పట్టుసాలే సంఘం వారు వ్యవహరించారు. అనంతరం దాతల పేరిట ప్రత్యేక పూజలు వనర్చి, తీర్థప్రసాదాలతోపాటు దాతలను ఘనంగా రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుక్రబహ్మణ్యం అర్చకులు, భక్తాదుల నడుమ సత్కరించారు. ఆలయము వెలుపల, బయట విద్యుత్ దీపాలతో అలంకరణ, టెంకాయ పట్టా, మామిడాకులతో వివిధ పూలమాలలతో అలంకరించారు. అనంతరం రథోత్సవ కమిటీ వారు మాట్లాడుతూ.. సంవత్సరం మే నెలలో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, భక్తాదులందరికీ అన్ని సౌకర్యాలు కూడా కల్పించి, వేడుకల్లో వివిధ వాహనాల్లో స్వామివారిని ఊరేగించడం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో ఉభయ దాతల సహాయ సహకారములతోనే విజయవంతంగా ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నడుస్తోందని, వారందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ ఊరేగింపులో అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాళ్ల పుల్లయ్య బృందం వారు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అందర్నీ ముగ్ధుల్ని చేశాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు, ఆలయ ఈఓ వెంకటేషులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, హరి, భక్తాదులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ ఒకరి మృతి ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రమాదంలో మృతి చెందిన కందుకూరి కిష్టప్ప

కనగానపల్లి, మే 19 ప్రభాతవార్త

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు ఆదివారం సాయంత్రం అనంతపురం నగరానికి చెందిన సోహెల్, నారాయణ లోకేష్‌లు వీరు ఒకే బైక్‌లో నసనకోట ముత్యాలమ్మ దేవాలయంకు వెళ్లి దర్శించుకుని తిరుగు ప్రయాణంలో మామిళ్లపల్లి వద్ద ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయం సమీపంలో మండల కేంద్రానికి చెందిన కందుకూరు కిష్టప్ప 60 సం.బైక్‌లో వస్తుండగా రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొనడంతో మృతుడు కిష్టప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. సోహెల్, నారాయణ, లోకేష్‌లుగా బాగా మధ్యం సేవించి అతివేగంగా నడుపుకుంటూ కుడివైపు వస్తున్న కందుకూరి కిష్టప్ప బైక్‌ను వారు ఎదురుగా వెళ్లి ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలోనే కందుకూరు కిష్టప్ప మృతి చెందగా సోహెల్, నారాయణ, లోకేష్‌లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానిక పోలీసులు 108 ద్వారా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్యతోపాటు ఇద్దరు కూతుళ్లు కొడుకు ఉన్నారు. ఎస్సై మల్లికార్జున రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా జరిగిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ ఉత్సవ వేడుకలు

కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, మే 19 ప్రభాతవార్త

పట్టణంలోని బ్రహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ఆలయ ఈఓ వెంకటేషులు, రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం, భక్తులు భక్తాదుల ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఐదవ రోజు ఆదివారం సాయంత్రం ఆలయంలో శ్రీదేవి భూదేవిల లక్ష్మివెంకటేశ్వరస్వామి యొక్క కళ్యాణ ఉత్సవ వేడుకలు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భానుప్రకాష్ చక్రధర్ నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవమునకి ఉభయ దాతలుగా గజనాన్ని పట్టుసాలే సంఘం వారు నిర్వహించడం వల్ల ఆలయ ఈఓ రథోత్సవ కమిటీ వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ వారి పేరిటన విశేష పూజలు నిర్వహించి, వారిని ఘనంగా సత్కరించారు. తిరుమల తిరుపతి ప్రముఖ క్షేత్రాలు అయినటువంటి వారి సాంప్రదాయ పద్ధతిలోనే కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అర్చకులు విశ్వక్షణా పూజ, పు ణ్యాహవచనం, మూల విరాట్ విగ్రహాలకు ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు. మాంగళ్యధారణ తదితర కార్యక్రమాలను భక్తాదుల నడుమ నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవం దాదాపు రెండు గంటలపాటు అంగరంగ వైభవంగా భక్తాదులు, దాతలు నడుమ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుత్తి, మే 19 ప్రభాతవార్త

ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన పక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ నబీరసూల్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని జంగాలకాలనీ, గ్రామీణ ప్రాంతంలోని గొందిపల్లిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌంటింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో వుందని ప్రజలు గుంపులుగా వుండరాదన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం వారు ప్రజలకు పలు సూచనలు ఇచ్చారు.

గుత్తి టౌన్‌బ్యాంకు చైర్మన్‌కు నోటీసులు జారీ

బ్యాంకు చైర్మన్‌ను నోటీసు ఇస్తున్న దృశ్యం

గుత్తి, మే 19 ప్రభాతవార్త

గుత్తి పట్టణ కో ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు చైర్మన్ అబ్దుల్‌జిలాన్‌కు ఆదివారం సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు నోటీసులు జారీ చేశారు. స్థానిక వసుధ ఫంక్షన్‌హాల్‌లో ఆయన బ్యాంకు సర్వజన సహాసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ నోటీసులు జారీ అయ్యాయి. ఎన్నికల నిబంధనలు అనుసరించి ముందస్తు సమాచారం లేకుండా ఎలాంటి సమావేశాలు నిర్వహించాలని సిఐ తెలిపారు. 144 సెక్షన్ అమలులో వున్నందున నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ మేరకు సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.

ఎయిడ్స్ బాధిత మృతులకు నివాళులు

గుత్తి, మే 19 ప్రభాతవార్త

క్యాండిల్ డే నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో ఆదివారం హ్యాండ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఏపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, నివారణ నియంత్రణ విభాగం వర్యవేక్షణలో కొవ్వొత్తులు వెలిగించి మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజలు హెచ్ఐపి పట్ల అవగాహన పెంపొందించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, సందీప్‌కుమార్, కృష్ణవేణి, రాధ, లావణ్య, జోత్స్న, షంషాద్, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా మహిళా నేతకు ఆర్థిక చేయూత

గుత్తి, మే 19 ప్రభాతవార్త

గుత్తి ఆర్ఎస్‌కు న్యాయవాది, వైకాపా మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు నిర్మలారెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండడంతో వైకాపా పార్టీ అండగా నిలిచింది. గత మూడు రోజులుగా ఆమె తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సూచనల మేరకు ఆ పార్టీ నాయకులు ఆమెకు 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి చేయూతనిచ్చారు. భవిష్యత్తులో పార్టీ అండగా వుంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిభిరం

ధర్మవరం రూరల్, మే 19 ప్రభాతవార్త

మాట్లాడుతున్న జయసింహా

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి-

డిఎంఎంఆర్04 : కార్యక్రమానికి హాజరైన దృశ్యం

బెంగుళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిభిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా మాట్లాడుతూ.. పేదలకు వైద్య సేవ చేయుటలోనే ఎంతో సంతృప్తి ఉందని ఆదివారం ఈ శిభిరానికి 176 మంది కంటి రోగులకుగాను ఇందులో 126 మంది కంటి ఆపరేషన్లకు ఎ ంపిక కావడం జరిగిందని, వీరిని 22వ తేది ఉచితంగా బెంగుళూరు ఆసుపత్రికి తీసుకొని వెళ్లి ఆపరేషన్లు చేసి తిరిగి రావడం జరుగుతుందని తెలిపారు. ఈ శిభిరానికి దాతలుగా కీ .శే.బండి చిన్నపుల్లయ్య వారి కుటుంబ సభ్యులు వ్యవహించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రోటరీ క్లబ్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దాదాపుగా 30 వేలకుపైగా ఆపరేషన్లు చేయించి ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రోటరీ క్లబ్ వివిధ రకాల సేవలను చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. అంతేకాకుండా ప్రజలందరూ కూడా నేత్రదానంపై అవగాహన పొంది, అంధత్వాన్ని నివారించడానికి రెండు జీవితాలలో వెలుగు నింపడానికి అందరి సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగబూషణ, సుదర్శన్ గుప్తా, కృష్ణమూర్తి, నరేందర్‌రెడ్డి, మనోహర్, గుప్తా, కృష్ణమూర్తి, రత్న శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నేతలపై ఆరోపణలు చేయడం సరైందికాదు

- విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఉరవకొండ, మే 19 ప్రభాతవార్త

విలేఖరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

దశాబ్దాల చరిత్రల కల్గిన, ఎందరో త్యాగవీరులనిచ్చిన కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాయకులు సొంత పార్టీపైనే అర్థరహితమైన ఆరోపణలు చేయడం, నేతలను కించపర్చేలా మాట్లాడటం దారుణమని అలాంటి వారిపై పార్టీ అదిష్టానం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డీసీసీ ఉపాధ్యక్షుడు వడ్ల ఆంజినేయులు, రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి రేగటి చెన్నప్ప, జిల్లా కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, వజ్రకరూరు మండల కన్వీనర్ పంది కుంట శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు. ఆదివారం ఉరవకొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో పదవులు అనుభవిస్తున్న కొందరు నాయకులు పార్టీ అదిష్టాన నిర్ణయం మేరకు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేశారని అలాంటి వారిపైన నిరాధారమైన ఆరోపణలు చేస్తూ విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు కనీసం ఏజెంట్లను నియమించుకోలేదని విమర్శించడం సరైంది కాదన్నారు. పార్టీ అదిష్టానానికి ముడుపులు చెల్లించి టికెట్లు దక్కించుకున్నారని మాట్లాడట ం భావ్యం కాదన్నారు. తమ ఉనికిని కాపాడుకోవడానికి పార్టీ ఎన్నికల బరిలో నిలిపిన అభ్యర్థులపైన పార్టీ బాధ్యులపైన లేనిపోని ఆరోపణలు చేస్తున్న వారిపై అదిష్టానం వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాంటి వారితో పార్టీకు నష్టం వాటిళ్లదంతప్ప ఎలాంటి ఉపయోగం ఉండదని పేర్కొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శప్రాయం

- సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా సుందరయ్య 39వ వర్ధంతి

పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ, మే 19 ప్రభాతవార్త

నమ్మిన సిద్ధాంతాలకోసం సర్వస్వం ధారపోసిన ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు దివంగత పుచ్చలపల్లి సుందరయ్య అందరికీ ఆదర్శప్రాయులని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం పుచ్చలపల్లి 39వ వర్ధంతిని ఆ పార్టీ ఘనంగా నిర్వహించింది. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ శాఖను ఏర్పాటుచేసి జిల్లాలో జరిగిన అనేక పోరాటాల్లో, ఎన్నికల సభల్లో సుందరయ్య ప్రధాన భూమిక పోషించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటానికి పుచ్చలపల్లి నాయకత్వం వహించారని కొనియాడారు. వేలాది మంది యోధులు ప్రాణాలర్పించిన ఆ పోరాటం నిజాం రాచరిక రాజ్యాన్ని కుప్పకూల్చిందని తెలిపారు. 1952లో జరిగిన పార్లమెంటు ఎన్నికల తరువాత మొదటి ప్రతిపక్ష నేతగా పార్లమెంటులో వ్యవహరించారన్నారు. 1955 నుండి 1967 వరకు, తిరిగి 1978 నుండి 1983 వరకు రాష్ట్ర శాసనసభ సభ్యుడిగా వున్నారని తెలిపారు. సైకిల్‌పై పార్లమెంటుకు, అసెంబ్లీకు వెళ్లి ప్రజాప్రతినిధులు ఎలా ఉండాలో ఆచరించి చూపిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని ఆయన చూపిన బాటలోనే తాము పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, మహాలక్ష్మి, భాషా, మోహన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

వై.రాంపురం జెడ్పీ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..!

ఉరవకొండ, మే 19 ప్రభాతవార్త

2000-01 బ్యాచ్ 10వ తరగతి చదివిన విద్యార్థులు

మండల పరిధిలోని వై.రాంపురంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పాఠశాలలో 2000-01 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు చదువుకున్న పాఠశాల వేదికగా 24 సంవత్సరాల తరువాత కలుసుకున్నారు. బ్యాచ్‌లో 59 మంది విద్యార్థులుండగా ఎక్కడెక్కడో వివిధ వృత్తులు, వ్యాపారాల్లో స్థిరపడిన 47 మంది పాఠశాలకు చేరుకొని తమ చిన్ననాటి మిత్రల ఆప్యాయపు పలకరింపులు, అనురాగపు కౌగింతలతో ఒకరి క్షేమ సమాచారాలు మరొక తెలుసుకొని చదువుకునే రోజుల్లో గడిపిన మధుర క్షణాలను గుర్తుకు తెచ్చుకొని ఇప్పుడు ఎక్కడ ఏంచేస్తున్నారో ఒకరి గురించి మరొకరు తెలుసుకుంటూ ఉదయం మోదలు సాయంత్రం వరకు ఎంతో ఆనందంగా గడిపారు. అంతే కాకుండా పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు జానకితోపాటు విద్యాబుద్ధులు నేర్పి తమ భవిష్యత్తుకు బంగారుబాట వేసిన అప్పటి విశ్రాంత హెచ్ఎం చింతా శ్రీనివాసులు, హిందీ ఉపాధ్యాయురాలు సుధ, సైన్సు ఉపాధ్యాయులు శివానంద, వెంకటరమణలను ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించి ఆశీర్వదాలు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమవద్ద చదువుకున్న విద్యార్థులు నేడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ రంగాల్లో స్థిరపడినట్లు తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు వెంకటరెడ్డి, శంకర్, సాయిప్రతాప్, బాబు, తిమ్మప్ప, ఎర్రమ్మ, సరోజ తదితరులు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపారు.

దుకాణాల్లో పెట్రోల్, డీజిల్ అమ్మరాదు

తాడిమర్రి, మే 19 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ అమ్మకాలు నిషేదించినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. ఆదివారం సాయంత్రం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో జరిగిన దుకాణాల యజమానులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్, కిరోసిన్ తదితర వాటిని గ్రామీణ ప్రాంతాల్లో అమ్మడం ప్రభుత్వం నిషేదించిందని, ఈ ఆదేశాలను ప్రతి ఒక్కరు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం పెట్రోల్ డీజిల్ బంకుల్లో మాత్రమే అమ్మే విధంగా ఆదేశాలు ఉన్నాయని, ఇతరాత్రప్రాంతాల్లో విడిగా, లూజుగా అమ్మడం చట్ట వ్యతిరేకమన్నారు. అలాగే కర్ణాటకమద్యం, అమ్మరాదని హోటళ్లలో, కబాబ్ సెంటర్లలోనూ మద్యాన్ని అమ్మడం కూడా నేరమేనన్నారు. అలాగే గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా వెంటనే ఎస్ఐ నెంబర్ 9440901893కి ఫోన్ చేసి చెప్పాలని తెలిపారు. గ్రామాల్లో రాజకీయ గొడవలు కానీ, ఎన్నికల విశ్లేషణ కానీ చేయరాదని, బెట్టింగ్‌లు నిషేదించడమైందని తెలిపారు. వీటిని అతిక్రమిస్తే ఎలక్షన్ కేసులను నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వ్యాపారస్తులు, హోటళ్ల యజమానులు పాల్గొన్నారు. స్థానిక పోలీసులను వారికి పరిచయం చేసి ఆయా గ్రామాల్లో సమాచారాన్ని విలేజ్ కానిస్టేబుళ్ల, మహిళా పోలీసులకు తెలపాలన్నారు.

దుకానాల యజమానులతో మాట్లాడుతున్న ఎస్ఐ

దశభుజ గణపతికి తెదేపా నాయకులు ప్రత్యేక పూజలు

రాయదుర్గం, మే 19 ప్రభాతవార్త:

పూజలు నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దశభుజ గణపతి దేవాలయం నందు ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలహారాలను అందించి అభిషేకాలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అఖండ మెజార్టీ సాధించి మన రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అత్యధిక మెజార్టీ సీట్లు సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలన్నారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గంలో కాలవ శ్రీనివాసులు అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా మరియు మంత్రి కావాలని వారు దశభుజ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దాసరి సత్తి, పైతోట శీన, ఖైధీ వెంకటేశులు, ప్రహ్లాద, తమ్మయ్య, బంజి ఓబయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సుందరయ్య వర్ధంతి

పుట్టపర్తి రూరల్ మే 19 ప్రభాతవార్త

సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపియం నాయకులు

నిరాడంబర, ప్రజా సేవకుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సిపిఎం నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి సిపిఎం కార్యాలయంలో ఎర్రదొర సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం ఇంతియాజ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య నిజీయితీకి మారుపేరుగా ఉదహరించే మహానాయకులతో ఒక్కరన్నారు. ఈయన 1913లో నెల్లూరు జిల్లా అలగానిపాడులో జన్మించారు. స్వాతంత్ర్య పొరాటంలో పాల్గొని జైలుకెళ్లారని కమ్యూనిస్టు పార్టీలో చేరి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారని ప్రజాసేవకు నిబద్ధుడై పిల్లల్ని సైతం కనలేదు. చట్టసభలకు కూడా సైకిల్ పైనే వెళ్లిన నిరాడంబరుడు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసి చరిత్ర పుటల్లో నిలిచిన ఈ ఎర్రసూరీడు 1985 మే 19న అస్తమించడం జరిగిందన్నారు. ఈయన ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, బ్యాళ్ళ అంజి. ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, ముత్యాలు, శ్రావణి, గంగుల సిద్దూ పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఘర్షణ గ్రామ వాలంటీర్ హత్య

గోరంట్ల మే 19 ప్రభాతవార్త

వివరాలను వెల్లడి స్తున్న డిఎస్పి, సిఐ

మద్యం మత్తులో ఒకరినొకరు ఘర్షణకు దిగి వాలంటీర్ ను కొట్టి హత్య చేసిన సంఘటన గోరంట్ల మండలంలో సంచలనం రేపింది. పెనుకొండ డిఎస్పి బాజీజాన్ సైదా తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని మల్లాపల్లి గ్రామానికి చెందిన కొడిపల్లి నరసింహులు కుమారుడు అనిల్‌కుమార్ యాదవ్(24) గ్రామ వాలంటీర్‌గా పని చేస్తున్నాడు అయితే మద్యానికి అలవాటు పడి ఆదివారం మల్లాపల్లి గ్రామానికి చెందిన నరసిహమూర్తి మరియు నరేష్ తో కలిసి కర్ణాటక ప్రాంతంలోని పెసలపర్తి గ్రామానికి మద్యం సేవించడానికి వెళ్లారు. అయితే అక్కడ మద్యం సేవించి అనిల్‌కుమార్ తన ద్విచక్ర వాహనం ఏపి 04 ఏకే 2580 నెంబర్ గల పల్సర్ వాహనంలో ఇంటికి వస్తున్నాడు, మండలంలోని పులేరు పంచాయితీలో గల కొత్త బయనపల్లి వద్దకు రాగానే కొత్తచెరువు గ్రామానికి చెందిన షిఫ్ కారులో వచ్చిన వారితో మద్యం మత్తులో ఒకరినికరు ద్విచక్ర వాహనం మరియు కారు ఢీ కొట్టుకొని వాగ్వాదానికి దిగారు. ఘర్షణకు దారితీసింది. దీంతో కారులో వచ్చినవారు అనిల్‌కుమార్ యాదవ్ ను బలంగా కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతిచెందారు. అయితే వెనుక మరో ద్విచక్రవాహనం వస్తున్న మల్లాపల్లి గ్రామానికి చెందిన నరసిహమూర్తి నరేష్ అనువారు సంఘటనను చూసి కేకలు వేయడంతో కారు వదిలి పారిపోతుండగా పట్టుకోవడానికి ప్రత్నించడంతో ఒకరు దొరకగా పోలీసులకు అప్పగించారు. మరో ఐదు మంది అక్కడి నుండి పరారైనట్లు తెలిపారు. ఈ సంఘటన పై సిఐ సుబ్బరాయుడు తన సిబ్బందితో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు జరిపి నిందితులను అదుపులోకి తీసుకొని వారు వాడిన ఏపి 02 బిఎస్3627 నెంబర్ గల షిఫ్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే మృతుడు తండ్రి కొడిపల్లి నరసింహప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి వెల్లడించారు. ఈ సంఘటనపై అన్ని కొణాలలో దర్యాప్తు జరిపి పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. అయితే ఇప్పటికే మద్యం సేవించి అనిల్‌కుమార్ వాలంటీర్ను హత్యచేసిన 6 మంది నిందితులను పై పాత కేసులో ఉన్నాయని నేరా చరిత్ర కలిగిన వారిగా గుర్తించమన్నారు. మృతుడు అనిల్‌కుమార్ యాదవ్ ను హత్యచేసి చంపడంతో మృతుని తల్లిదండ్రులు బంధువులు రోదించారు. హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మృతుని కుటుంబ సభ్యులు డిఎస్పి మరియు సిఐ లను కొరారు.

అనిల్‌కుమార్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

సాయి మహిమలు.. యదార్థ గాథలు

పుట్టపర్తి రూరల్ మే 19 ప్రభాతవార్త

నృత్య ప్రదర్శన చేస్తున్న బాలవికాస్ విద్యార్థులు

శ్రీ సత్యసాయి సేవాసంస్థలు చెన్నై ఆధ్వర్యంలో 1300మంది సాయి భుక్తులు నిర్వహిస్తున్న పర్తియాత్ర లో భాగంగా రెండవరోజు ఉదయం బాలవికాస్ విద్యార్థులు కొలాటం విత్ డివైన్ డిజైన్ అను రంగుల నాటికి ప్రదర్శించారు. ఈ కార్యక్రమం తమిళనాడులోని పురాతన గ్రామీణ కళ, ప్రదర్శన దక్షిణాది నుండి ఈ సాంప్రదాయ కళారూపాన్ని మరియు ఉత్తరాది నృత్య రూపాలను ఒకచోట చేర్చి ఈ ప్రదర్శన సాగింది. అనతంరం సేవా సంస్థల ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరిస్తు చెన్నై సౌత్ రీజియన్ జిల్లా అధ్యక్షుడు ఆర్ ఆనంద్ ప్రసంగించారు. తిరిగి సాయంత్రం తపోవనం స్థల పురాణం పుస్తకంలోని వాస్తవ సంఘటనల ఆధారంగా సాయి మహిమ అనే పేరుతో తమిళంలో అద్భుతమైన నాటకాన్ని ప్రదర్శించారు. అనంతరం సాయి విద్యార్థులు భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం ట్రస్ట్ వర్గాలు విద్యార్థులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

కర్ణాటక వార్తలు

ఏడాది పరిపాలన పూర్తి చేసుకున్న సిద్ధరామయ్య సర్కారు

బెంగళూరు, మే 19, ప్రభాతవార్త ప్రతినిధి

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

దక్షిణాదిలో కాంగ్రెస్ పార్టీకు గట్టి నేలను సమకూర్చి కర్ణాటక మోడల్ ద్వారా దేశమంతటా పేరు ప్రతిష్టలు పొందుతున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సర్కారు నేడు తొలి సంవత్సరం పరిపాలనను పూర్తిచేసి ద్వితీయ సంవత్సరం లోనికి అడుగుపెడుతుంది. దేశ మంతటా ప్రధాని మోదీకు ఎదురులేకుండా జైత్రయాత్ర కొనసాగుతున్న తరుణంలో ఆయన జైత్రయాత్రకు కర్ణాటకలో అడ్డుకట్ట వేసి ప్రజల మద్దతుతో 136 అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్న సిద్ధరామయ్య తన జనప్రియ కార్యక్రమాల ద్వారా సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల మద్దతును పొందారు. సిద్దెకనామిక్స్ గా పేరపొందిన సిద్ధరామయ్య అయిదు గ్యారంటీ కార్యక్రమాలు కర్ణాటకలో కరవు కాలంలోను రాజ్యం ముఖ చిత్రాన్ని మార్చివేశాయి. వీటిద్వారా రాష్ట్రంలో 2.5కోట్ల మందిని పేదరికం రేఖనుంచి పైకి తెచ్చి మధ్యమవర్గంగా మార్చారని విశ్లేషకుల చేత సిద్ధరామయ్య భేష్ అనిపించుకున్నారు. ఇటీవల కాలంలో పనిచేసే సర్కారుగా సిద్ధరామయ్య కెబినెట్ పూర్తిస్థాయి మంత్రివర్గంతో సమర్థమంతులైన మంత్రులతో వివిధ శాఖలను నిభాయించి అందరిని సమైక్యంగా ముందుకు నడిపించటం సిద్ధరామయ్య వంటి పరిపాలన దక్షుడికి సాధ్యపడింది. కర్ణాటకలో 2019నుంచి 2023 వరకు పరిపాలించిన జెడిఎస్ బిజెపి సర్కార్లు ప్రజలను పీడించి లంచాల సర్కార్లుగా పేరుమోయటం బిజెపి హయాంలో ప్రతిపనికి 40శాతం కమిషన్ లంచం ఇస్తేనే పనులు జరుగుతాయని ప్రచారం పొందటంతో బిజెపి నిరుడు జరిగిన విధానసభ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయింది. బిజెపి పాలనతో రోసిపోయిన ప్రజలు కాంగ్రెస్ కు బ్రహ్మరథం పట్టి 136 సీట్లను గెలిపించారు. ఎన్నికల్లో ఓటర్లకిచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అయిదు గ్యారంటీ పథకాలను పకడ్బందిగా అమలుచేసి వాటికి బడ్జెట్ సపోర్టును ఇచ్చారు. దీంతో కర్ణాటకలో కరవు కాలంలోను 4.50కోట్ల మంది ప్రజలు నెలకు తలా 5నుంచి 6వేల రూపాయల సర్కారు సాయాన్ని పొంది తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచు కున్నారు. దేశమంతటా పేరుపొందిన కర్ణాటక మోడల్ సంక్షేమపథకాలకు మంచి పేరు తెచ్చాయి. ఈ కార్యక్రమాల అమలు వలన కరవు కాలంలోను కర్ణాటక ప్రజలు కొద్దిపాటి కష్టాలతోనే తమ ఈతిబాధల నుంచి విముక్తి చెందారు. సిద్దెకనామిక్స్‌గా పేరు పొందిన సిద్ధరామయ్య జనప్రియ కార్యక్రమాలనే చివరకి కేంద్ర సర్కారు కూడా కాపీ చేసి మోదీకా గ్యారంటీ అని ఊదరగొడుతోంది. కర్ణాటక సర్కారు గ్రామీణ భాగంలోని రైతాంగాన్ని ఆదుకోవాలంటే మొదట ఆయా గ్రామాల్లో భూములు ఉండికూడా వాటిపైన ఒక్కరూపాయి బ్యాంకు సాయం పొందలేని రైతులకు పట్టాభూములను దఖలు చేసే ఆందోళనను చేపట్టాలి. పోడు భూముల సమస్యను పరిష్కరిస్తే రైతులు తమంతట తామే ఆర్థిక స్వావలంబన సాధిస్తారు. కంటిముందు సొంత భూములు ఉండికూడా వాటిమీద ఎలాంటి హక్కులు లేని రైతుల సమస్యను ప్రాధ్యాన్యత అంశంగా సర్కారు పరిగణించి రెవెన్యూశాఖను జాగృతం చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. కాగా బెంగళూరు లాంటి పట్టణాల్లో సెంటూ, కుంట భూములను తమ పేరిట రిజిస్టర్ చేయించుకునే అవకాశాన్ని గత బిజెపి సర్కారు బలవంతంగా పట్టణ భూముల గరిష్ట పరిమితి చట్టం సవరణల పేరిట ప్రజల నెత్తిన గుదిబండను పెట్టడంతో లక్షలాది మంది ప్రజలు తమ నివేశనాలను చిన్నపాటి భూములపైన హక్కులు పొందలేక సతమతం అవుతున్నారు. ఈ అంశాన్ని ప్రాధాన్యతగా పరిగణించి సర్కారు బెంగళూరులో 5కుంటల పైబడిన భూములకు రిజిస్ట్రేషన్ పేరిట పెట్టిన నిబంధనలు తక్షణం ఎత్తి వేసి పేదలకు మధ్యతరగతి ప్రజలకు కాస్తంత ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని ఇస్తే సర్కారుకు మంచిపేరు వస్తుంది. ఇది కూడా రెవెన్యూశాఖ చేపట్టాల్సిన అంశం. బెంగళూరు మంగళూరు మైసూరు కల్బుర్గి, బెళగావి, రెవెన్యూ డివిజన్లలో రైతుల పండించి పంటలకు స్థానిక మార్కెట్‌ను కల్పిస్తే సర్కారును ప్రజలు అభినందిస్తారు. సిద్ధరామయ్య సర్కారు తాగునీరు తినటానికి ఆహారం పనిచేసేందుకు ఉపాధినె కల్పిస్తే కర్ణాటకలో అందుబాటులో ఉన్న యువకులకు లక్షలాది మందికి సులభంగా ఉపాధి లభిస్తుంది. సిద్ధరామయ్య సర్కారు ఈదిశలో అడుగులు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

బెంగళూరులో మాదకద్రవ్యాల రవాణా కాంగో జాతీయుడి అరెస్టు

బెంగళూరు, మే 19, ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరులో పలువురుకి మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న కాంగో జాతీయుడిని కేరళ పోలసుల సాయంతో బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గత నెలలో ఎర్నాకుళంలో విపిన్ అనే యువకుడిని మాదకద్రవ్యాల విక్రయం కేసులో కేరళ పోలీసులు అరెస్టు చేశారు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు బెంగళూరులో మాదక ద్రవ్యాలను రవాణా చేసే కాంగో జాతీయుడు రెంగార పాల్‌ను అదుపులోనికి తీసుకున్నారు. ఇతగాడు దక్షిణ భారత దేశంలో పలుచోట్ల డ్రగ్స్‌ను పెడ్లర్‌ల ద్వారా విక్రయిస్తున్నాడని తెలిపారు. కేరళ పోలీసులు అతడిని తమ స్వాధీనానికి తీసుకుని కేరళకు వెళ్లారు. దుండగుడి నుంచి అరకిలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

మాజీ ప్రధాని దేవెగౌడ బలి తీసుకునేందుకు కాంగ్రెస్ కుట్ర

- కుమారస్వామి ఆరోపణలు

బెంగళూరు, మే 19, ప్రభాతవార్త ప్రతినిధి

మాజీ సిఎం కుమారస్వామి

అశ్లీల విడియోల కేసు పేరిట మాజీ ప్రధాని దేవెగౌడ కుటుంబంపై బుర ద జల్లేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్రపన్నిందని మాజీ సిఎం కుమారస్వామి ఆరోపించారు. ఆయన ఆదివారం ఈమేరకు ఒక ప్రకటనలో తెలిపారు. తమ తండ్రి దేవెగౌడ 92 వయస్సులో నెమ్మది జీవితం గడపకుండా చేసేందుకు కాంగ్రెస్ సర్కారు ప్రజ్వల్ రేవణ్ణ కేసును పావుగా ఉపయోగించుకుంటుందని ఆరోపించారు. ఈకేసు ద్వారా ప్రధాని మోదీపైన బిజెపి నాయకత్వం పైన జెడిఎస్ నాయకులపై బురద జల్దేందుకు కాంగ్రెస్ కుటిల యత్నాలు చేస్తోందని ఆరోపించారు. సర్కారు బాధితురాళ్లకు అండగా నిలబడేది పోయి విపక్షాలను కేంద్రీకరించి ఆరోపణలకు గురిచేసిందన్నారు. ఉపముఖ్యమంత్రి శివకుమార్ కుట్రవలనే ప్రజ్వల్‌రేవణ్ణ పెన్‌డ్రైవ్‌లు వీధుల్లోకి వచ్చాయని ఆరోపించారు. వెంటనే డిసిఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

పోలీసులపై బిజెపి ఎంఎల్ఎ వీరంగం

మంగళూరు, మే 19, ప్రభాతవార్త ప్రతినిధి

బ్రిండగడి ఎంఎల్ఎ హరీష్ పూంజా

మంగళూరు జిల్లాలోని బెళ్తంగడి బిజెపి ఎంఎల్ఎ హరీష్‌పూంజా ఆదివారం అక్కడి పోలీసుస్టేషన్‌లోని పోలీసు అధికారులపై రంకెలువేసి చెడామడా తిట్టారు. ఈ సంగతి వైరల్ కావటంతో కర్ణాటక కాంగ్రెస్ పార్టీ సదరు బిజెపి గూండా ప్రవర్తనను ఎండగట్టాలని ప్రజలకు పిలుపిచ్చారు. అక్కడి యువ బిజెపి నాయకుడి కల్లుక్వారీ తవ్వకాలను అడ్డుకున్నందుకు పోలీసు అధికారికి ఎంఎల్ఎ అక్షింతాలు వేశారు. తన అనుమతి లేకుండా బిజెపి నాయకుడిని ఎలా అరెస్టు చేస్తారని పోలీసు అధికారలును నిలదీశారు. స్టేషన్‌లోనికి అడుగుపెడుతూనే హరీష్ పూంజా ఎస్సై పైన ఆగ్రహంతో ముందుకు వెళ్లారు. అతడి అనుచరులు శాసనసభ్యుడిని అదుపుచేసి వెనక్కితీసుకువెళ్లటంతో వవాదం సద్దుమణిగింది.

ఐపిఎల్ బెట్టింగ్‌లో లాస్ 'యువకుడి ఆత్మహత్య

రాయచూరు, మే 19, ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరులో శనివారం రాత్రి జరిగిన చెన్నై బెంగళూరు క్రికెట్ మ్యాచ్‌లో బెట్టింగ్ కాచిన సింధనూరు తాలూకాకు చెందిన యువకుడు క్రికెట్ బెట్టింగ్ కోసం చేసిన అప్పు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న ఉదంతం వెలుగులోనికి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సింధనూరు తాలూకా ముదిబాళ గ్రామానికి చెందిన బసవ అనే యువకుడు ఈ మ్యాచ్‌లో చెన్నై జట్టు గెలుస్తుందని పెద్దమొత్తంలో బెట్టింగ్ కట్టాడు. చివరికి బెంగళూరు ఆర్‌సిబి జట్టు గెలవటంతో నిరాశకు గురైన ఈ యువకుడు తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

అశ్లీల విడియోల కేసులో ప్రజ్వల్ రేవణ్ణ అరెస్టుకు వారంట్ జారీ

బెంగళూరు, మే 19, ప్రభాతవార్త ప్రతినిధి

హాసన్ సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అశ్లీల విడియోల పెన్‌డ్రైవ్ కేసుకు సంబంధించి నిందితుడిని విదేశాల నుంచి రప్పించేందుకు బెంగళూరులోని ప్రజాప్రతినిధుల కేసుల ప్రత్యేక కోర్టు వారంట్‌ను జారీ చేసింది. ఈమేరకు బెంగళూరులోని 42వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అశ్లీల విడియోల ఉదంతం బయటపడటంతో ప్రజ్వల్ ఏప్రిల్ 27న దేశం విడిచి జర్మనీకు పరారయ్యాడని సిట్ అధికారులు తెలిపారు. అతడిని అక్కడినుంచి రప్పించేందుకు వేరే మార్గం లేకపోవటంతో సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. హాసన్ జిల్లా హొళెనరసీపురలో తన ఇంట్లో పనిమనిషిపైన ప్రజ్వల్ లైంగిక దౌర్జన్యం చేశాడని దాఖలైన కేసులో ఇతడు రెండో ముద్దాయిగా ఉన్నాడు. ఈకేసును విచారణ జరిపిన బెంగళూరు ప్రజాప్రతినిధుల కేసుల ప్రత్యేకకోర్ట్ ప్రజ్వల్ అరెస్టుకు వారంట్‌ను జారీచేసింది. దీంతో సిట్ అధికారులు అతడిని విదేశాల్లో పట్టి బంధించి తీసుకువచ్చేందుకు వీలు కలిగింది. కాగా దేశం నుంచి పరారైన ప్రజ్వల్ గత 23రోజులుగా బెంగళూరులోని తన బ్యాంకు ఖాతాల నుంచి సొమ్ము డ్రా చేసుకోవటాన్ని పసిగట్టిన సిట్ ఇవాళ బ్యాంకు అధికారులకు మనవి చేసి అతడి బ్యాంక్ ఖాతాలను నిలుపుదల చేయించింది. ఈ కారణం చేత అయినా

04ATP19_04ATP19.qxd 19-05-2024 PM 10:48 Page 1

సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం

మాట్లాడుతున్న నాయకులు

ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

మహానీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు దక్షిణ భారత కమ్యునిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభను సీపీఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుందరయ్య వర్ధంతి సభ ఆదివారం మల్లు స్వరాజ్యం నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ ఒకటవ నగర కమిటీ కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. దేశానికి, రాష్ట్రానికి నేడు సుందరయ్య స్ఫూర్తి దాయక విధానాలు ఆవశ్యకత పెరిగిందని తెలిపారు. సుందరయ్య రాసిన విశాలాంధ్రలో ప్రజారాజ్యం పుస్తకం తెలుగు ప్రజల హృదయ స్పందనగా ఇప్పుడు మారిందని, అప్పుడు ఆయన రాసిన పుస్తకమే ఇప్పుడు స్ఫూర్తిదాయకంగా ఉందని తెలిపారు. 1951 ప్రథమ పార్లమెంట్‌లో కమ్యునిస్టు పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరించి ప్రతిపక్ష పార్టీ నాయకుడుగా సుందరయ్య ఎన్నో అనాడు ఉన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగలిగాడని కొనియాడారు. సుందరయ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలని అలా ఉన్నప్పుడు నిజమైన కమ్యునిస్టు మారుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య జన్మస్థలమైన అలగానిపాడు నుంచి సురేష్ వచ్చి ఆ గ్రామంలో సుందరయ్య చేసినటువంటి ఆదర్శమైన టువంటి పనులను తెలిపి కాలనీ వాసులను ఉత్తేజ పరిచారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా కొత్తగా పార్టీలోకి తీసుకున్న 50 యాగ్జలరీ సభ్యుల చేత కమ్యునిస్టు విలువలను కాపాడుతామని శ్రామిక, కార్మిక వర్గ ఐక్యత కోసం పాటుపడతామని వారితో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర నాయకులు ప్రకాష్, వెంకటనారాయణ, మసూద్, బాల కృష్ణ, గఫూర్, వెంకటేష్, రాజీవ్ కాలనీ మాజీ సర్పంచు హుస్సేన్, అంజి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, కాలనీ నాయకులు డేవిడ్, భీమేష్ కుమార్, హరి, శంషాద్, మాబున్నీ, పక్రుని, మోహన, వలి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతలతో సమావేశమైన పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల టిడిపి నాయకులతో అనంతపురం క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని జరిగిన సంఘటనలు, పపరిస్థితులను సమీక్షించారు.

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన పరిటాల సునీత

పరిస్థితులను పరిశీలిస్తున్న పరిటాల సునీత, ఇతర నేతలు

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

ఇటీవల జరిగిన ఎన్నికల ఈవిఎంలు జెఎన్‌టియులో భద్రపరిచిన విషం తెలిసింది. వాటి భద్రత తదితరాలను గురించి ఆదివారం మాజీ మంత్రి పరిటాల సునీత అక్కడకు చేరుకుని భద్రతా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆమెతోపాటు ఉన్నారు.

జల్లి సుబ్బరాజు కుటుంబానికి ఆర్థిక సాయం

- వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు

సుబ్బరాజును పరామర్శిస్తున్న బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, మే 19 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన జల్లి సుబ్బరాజు గత 20 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డారు. చికిత్స అనంతరం ఆదివారం తన స్వగృహానికి చేరుకున్న అతన్ని నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజి నేయులు, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డిలు పరామర్శించారు. అనంతరం సుబ్బరాజుకు ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ధైర్యంగా ఉండాలని వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట వైఎస్ ఆర్‌సిపి నాయకులు, భాస్కర్‌రెడ్డి, ఎల్.నాగరాజు, మత్స్య సంఘం అధ్యక్షులు వెంకట నారాయణ, లక్ష్మినారాయణరెడ్డి, చెవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమిషన్ కహానీలు కూటమి గెలుపు కోసమేనా..?

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

మొదట్లోనే చంద్రబాబు ఎలక్షనీరింగ్, ఎలక్షనీరింగ్ అంటే పేదలు, మహిళలు, వృద్ధుల ఓట్లు పడవని ఎన్నికల కమిషన్ మేనేజ్‌మెంట్ కోసం మాత్రమే బిజెపితో కలవడం, ఇదే బాబు ముందు చూపు అని రాష్ట్ర వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ఎన్నికలకు సిద్ధంగా లేదని, పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకోవడం కోసం కమిషన్‌ను మేనేజ్ చేసి, ఏప్రిల్ 11న జరగాల్సిన ఎన్నికలు మే 13 వరకు వాయిదా. అప్పటి వరకు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్న ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల బదిలీలు, ఎన్నికల చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఇదివరకే అమలులో ఉన్న పథకాలను నిలుపుదల చేయడం, ప్రక్క రాష్ట్రంలో కొనసాగించడం ఇంత నిస్సిగ్గు చర్య ఏనాడైనా జరిగిందా..? వైఎస్ వివేకానందరెడ్డిని జగనే హత్య చేయించినట్లు ఎన్నికల విధివిధానాలకు వ్యతిరేకంగా నడుచుకున్నా, కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా భేఖతర్ చేశారన్నారు.

22న ఇంటర్ ఖాళీ సీట్లకు కౌన్సిలింగ్ - డిసిఓ ఎం.మురళీకృష్ణ వెల్లడి

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాల్లో అంబేద్కర్ గురుకులాల్లో 2024-25 విద్యాసంవత్సరమునకు ఇంటర్ మొదటి సంవత్సరములో మిగులు సీట్ల భర్తీకి బిఆర్ఎజి సిఇటి 2024 ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మార్కులు ఆధారంగా బాలుర పాఠ శాలలో ఉన్న 154 ఖాళీలను, బాలికల పాఠశాలలో ఉన్న 295 ఖాళీ 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని ఉమ్మడి జిల్లాల ఎపిఎస్‌డబ్ల్యూఆర్ ఇఐ ఎస్ గురుకుల సమన్వయాధికారి అంగడి మురళీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.బాలురకు సంబంధించి ఎస్సీ కేటగిరిలో 79 నుంచి 16.25 మార్కుల వరకు అంటే జెండర్ ర్యాంక్ 22 నుంచి 7569 వరకు, ఎస్టీ కేటగిరిలో 58.75 నుంచి 20 మార్కుల వరకు అంటే జెండర్ ర్యాంకు 261 నుంచి 5730 వరకు, బిసి కేటగిరిలో 83.75 నుంచి 55 మార్కుల వరకు అంటే జెండర్ ర్యాంక్ 5 నుంచి 403 వరకు, ఓసి కేటగిరిలో 80.5 నుంచి 43.75 మార్కుల వరకు అంటే జెండర్ ర్యాంకు 19 నుంచి 1023 వరకు పొందిన బాలురకు ఈ నెల 22వ తేదీ నార్పల మండలం బి.పప్పూర్ గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. బాలికలకు సంబంధించిన ఎస్సీ కేటగిరిలో 72.25 నుంచి 8.75 మార్కుల వరకు అంటే జెండర్ ర్యాంకు 57 నుంచి 1937 వరకు, బిసి సి కేటగిరి 55 నుంచి 10 మార్కుల వరకు అంటే జెండర్ ర్యాంక్ 425 నుంచి 18,483, ఎస్టీ కేటగిరిలో 73.75 నుంచి 16.5 మార్కుల వరకు అంటే జెండర్ ర్యాంక్ 48 నుంచి 12867 వరకు, బిసి కేటగిరిలో 81.25 నుంచి 40 మార్కుల వరకు అంటే జెండర్ ర్యాంకు 11 నుంచి 2128 వరకు పొందిన బాలికలకు ఈ నెల 23వ తేది అనంతపురం రూరల్ మండల కురుగుంట గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. మార్కుల ఆధారంగా కౌన్సిలింగ్‌కు ఎంపిక అయిన వారికి సమాచారమును అప్లికేషన్ సమయంలో ఇచ్చిన మొబైల్ నెంబర్‌లకు అందిం చామన్నారు. బాలబాలికలకు నిర్దేశించిన కేంద్రాలలో ఆయా తేదీలలో ఉదయం 9:00 గంటలకు కౌన్సిలింగ్ ప్రారంభం అవుతుందన్నారు. విద్యార్థులు తమ మెరిట్ కార్డు, టెన్త్ మార్కుల మెమో, ఆధార్‌కార్డు, ఇన్‌కం క్యాస్ట్ కాపీలతో ఆయా తేదీలలో ఉదయం 9:00 గంటలలోపు కౌన్సిలింగ్‌కు హాజరు కావాలన్నారు. 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు కౌన్సిలింగ్‌కు రావాల్సిన అవసరం లేదన్నారు. బాలబాలికల పాఠశాలలో ఉన్న ఖాళీలకు 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నందున, కౌన్సిలింగ్‌కు వచ్చిన విద్యార్థులందరికీ సీట్ గ్యారంటీ లేదనే విషయాన్ని గమనించాలి అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే దగ్గర్లో ఉన్న అంబేద్కర్ గురుకులం లేదా డిసిఓ కార్యాలములో సంప్రదించాలని కోరారు.

నేటి నుండి రాయితీ వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

ఏఓ ఇలియాజ్ అహ్మద్

ఓబుళదేవరచెరువు, మే 19, ప్రభాతవార్త : రాయితీ వేరుశనగ విత్తనం కావాల్సిన రైతుల కోసం నేటి (సోమవారం) నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలియచేశారు. కే 6, కదిరి లేపాక్షి రకం వేరుశనగ విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక్కో పాసుపుస్తకానికి గరిష్టంగా 3 బ్యాగులు అందచేయడం జరగుతుందన్నారు. కే 6 వేరుశనగ విత్తనం 30 కేజీల బస్తాకు రాయితీ పోనూ రూ 1710, అదే విధంగా కదిరి లేపాక్షి రకం విత్తనం 30 కేజీల బ్యాగుకు రాయితీ మినహాయిస్తే రూ 1566 రైతులు చెల్లించాలన్నారు. వేరుశనగ విత్తనం కావాల్సిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రానికి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, మొబైల్ ఫోన్ వెంట తీసుకువెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ అనంతరం వేరుశనగ విత్తనాన్ని అందచేస్తామని ఏఓ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు రైతు భరోసా కేంద్ర అధికారిని సంప్రదించాలన్నారు.

దురుసుగా ప్రవర్తించే ఏపిఓపై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ఫ్రేమ్

- టీచర్ ఆంజినేయుకు కూడా - శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన డిఇఓ - వరుస వార్త కథనాల ప్రభావం

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

అనంతపురం సమగ్ర శిక్ష కార్యాలయంలో ఏపిఓగా పని చేస్తున్న జె.నారాయణస్వామి గత నెల 29న టీచర్ ఆంజినేయులు పట్ల దురుసుగా ప్రవర్తించడం జరిగింది. దీనిపైన వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురి తమయ్యాయి. ఈ కథనాలకు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ స్పందించారు. దీనిపైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

అందులో భాగంగా ఈ నెల 15న డిఈఓ బి.వరలక్ష్మి విచారణ చేశారు. ఏపిఓతోపాటు బాధ్యత టీచర్‌తో కూడా రాత పూర్వకంగా రాయించుకోవడం జరిగింది. విచారణ ఆధారంగా ఏపిఓతోపాటు బాధిత టీచర్‌లపై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ఫ్రేమ్ చేస్తూ డిఇఓ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులను శనివారం ఆ ఇద్దరు టీచర్లకు పంపించారు. పది రోజుల్లో వివరణ ఇవ్వాలని డిఈఓ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏపిఓ బాధిత టీచర్‌పట్ల దురుసుగా ప్రవర్థించి నేటికీ 20 రోజులు అవుతోంది. దీనిపైన వరుసగా కథనాలు వచ్చేంత వరకు విద్యాశాఖ, సమగ్ర శిక్షఅధికారులు స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం., ఈ ఘటనలో చర్యలు నుంచి తప్పించుకోవడానికి ఏపిసీ ద్వారా రిపోర్టును డిఇఓకు పార్వర్డ్ చేయనీయకుండా ఏపిఓ ఒత్తిడి చేసినట్లు పలువురు సమగ్ర శిక్ష ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఆఖరికి డిఈఓనే నేరుగా రంగంలోకి దిగడంతో విచారణతోపాటు ఫైల్‌కూడా ముందుకెళ్లింది.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

నివాళులు అర్పిస్తున్న సిఐటియు నాయకులు

ఓబుళదేవరచెరువు, మే 19, ప్రభాతవార్త : భారతదేశ తొలి ప్రతిపక్ష నేత, రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాంటం చేసిన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని సిఐటియు నాయకుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక ఆటో స్టాండ్‌లో పుచ్చలపల్లి సుందర యయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎటువంటి హంగు, ఆర్భాటాలకు వెళ్లకుండా సైకిల్‌పై పార్లమెంట్ వెళ్లిన దార్శనికుడు సుందరయ్య అన్నారు. రైతాంగ సమస్యల పట్ల ఆయన చేసిన పోరాటలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వివి రమణ, శ్రీరాములు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

అమడగూరు, మే 19 ప్రభాతవార్త

మండలంలోని బిల్లూరు కట్టపై వెలసిన గంగమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని గంగమ్మను దర్శించుకుని కొబ్బరికాయలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. హాజరైన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి కళాకారులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాయపల్లి గ్రామస్తులు, ఎగువ మిద్దులు, కొత్తూరు, బిల్లూరు, గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అపస్ కోర్ కమిటీ సమావేశం

శివప్రసాద్ నాయుడు

ఆదిశేషయ్య

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

నగరంలోని అపస్ జిల్లా కార్యాలయంలో ఆదివారం కోర్ కిమటీ సమావేశ: ఏర్పాటు చేశారు. రాష్ట్ర శాఖ అనుమతితో ఈ సమావేశంలో జిల్లా శాఖలోకి నూతనంగా గుత్తి మండలం ఊబి చెర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న పి.శివప్రసాద్‌నాయుడు జిల్లా ఉపాధ్యక్షులుగా, గార్లదిన్నె మండల సంజీవపురం బిసి కాలనీలోని ప్రైమరీ స్కూల్‌లో పని చేస్తున్న ఎస్.ఆదిశేషయ్యని జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం బలోపేతం దిశగా అందరం పని చేయాలని, సభ్యత్వ నమోదు జూన్ మాసంలో ప్రారంభించాలని, అదే విధంగా ఎపియుఎస్ రాష్ట్రశాఖ ఆఫీస్ భవన నిర్మాణ నిధి సేకరణ చేయాలని సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన జిల్లా ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ నాయుడు, కార్యదర్శి ఆదిశేషయ్యలు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల తోపాటు సంఘం బలోపేతం దిశగా పని చేస్తామని, ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర జిల్లా శాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు టి.వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బి.రాజేంద్ర ప్రసాద్, అనంతపురం జిల్లా అధ్యక్షులు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర గుప్తా, ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగాసన జడ్జెస్ శిక్షణా శిబిరం ముగింపు

మాట్లాడుతున్న జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.శివశంకర్

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక వేమన టెలిఫోన్ భవన్‌లో రాష్ట్రస్థాయి శిక్షణా స్థాయి ముగింపు కార్యక్రమంలో జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.శివశంకర్ మాట్లాడుతూ.. యోగాసన న్యాయమూర్తి శిక్షణ పొందిన వారికి దిశ నిర్దేశం చేశారు. పిల్లల్లో యోగ పట్ల ఆసక్తి కలిగించడంలో భాగంగా యోగాసనను ఒక క్రీడగా గుర్తించడం ఆనందించదగ్గ విషయం అని తెలిపారు. ఈ నెల 17వ తేది నుంచి 19వ తేది వరకు రాష్ట్రస్థాయి జడ్జెస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ అనంతపురం యోగాసన స్పోర్ట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలోజరిగింది. ఈ కార్యక్రమానికి ఎం.రాజశేఖర్‌రెడ్డి అధ్యఒత వహించారు. రిటైర్డ్ జడ్జి కె.శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బి.బాలగంగాధర్‌రెడ్డి డిప్యూటీ జనరల్ మేనేజర్ బిఎస్ఎన్ఎల్, పి.గురుప్రసాద్ అడ్వకేట్, అనంతపూర్ క్లబ్ కార్యదర్శి పి.కేశవరెడ్డి, యోగ గురువును దివాకరు మారుతి ప్రసాదు, తారక రామయ్య, దాదులూరయ్య తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యోగాసన స్పోర్ట్స్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షరాలు రాధిక, ఉపాధ్యక్షులు జె.శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి కరిబండి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీలు రమణ, రీసోర్స్ పర్సన్‌లు, శ్రీధర్‌రెడ్డి, నిర్మలరెడ్డి, అనిల్, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ట్రైనీ జడ్జిలు పాల్గొన్నారు.

కౌల్‌బజార్ పోలీసులచే 20 మొబైల్ ఫోన్‌లు యజమానులకు అప్పగింత

చోరీకి గురైన మొబైల్ ఫోన్‌లను కౌల్ బజార్ పోలీసులు మొబైల్ ఫోన్‌ల యజమానులకు అందజేస్తున్నప్పటి దృశ్యం

బళ్లారి, మే19, ప్రభాతవార్త: కౌల్‌బజార్ పోలీస్‌స్టేషన్ పోలీసులచే సీఈఐఆర్ (సాంకేతిక పరిజ్ఞానం) పోర్టల్ ద్వారా ఇటీవల సార్వజనికులు పోగొట్టుకున్న 20 మొబైల్ ఫోన్‌లను కనుగొని వ్యక్తుల నుంచి స్వాధీనపరుచుకొని వాటి సొంత యజమానులకు అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు ఒక ప్రకటనలో తెలిపారు. కౌల్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్‌లు మిస్సింగ్ కేసులు నమోదు కాగా, వాటిని సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి, మొబైల్ ఫోన్‌లు కనుగొనే కార్యం చేపట్టేందుకు జిల్లా ఎస్పీ మార్గదర్శకంలో సిటీ డీయస్పీ నేతృత్వంలో కౌల్‌బజార్ స్టేషన్ సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగి కార్యాచరణ చేపట్టారు. 2024 నుంచి ఇప్పటివరకు సుమారు 45కు పైగా మొబైల్ ఫోన్ల మిస్సింగ్ కేసులు కనుగొని వాటి యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. తమ ఫోన్‌లు తమకు బాధ్యతగా అప్పగించిన కౌల్‌బజార్ పోలీసుల కార్యసాధనపై అభినందనలు తెలిపారు. సదరు కార్యాచరణలో పాల్గొన్న డీయస్పీ చంద్రకాంత్ నందరెడ్డి, సీఐ ధర్మాకర్, సిబ్బంది వినోద్ కుమార్, పోలీసుల కార్యవైఖరిని ఐజీపీ కె.పి. రవికుమార్, ఏఎస్పీ నవీన్ కుమార్, జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారులు శ్లాఘించారు. సార్వజనికులు తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకుంటే తక్షణమే సీఈఐఆర్ డాట్ జీఓవీ డాట్ ఇన్ పోర్టల్‌ను సంప్రదించి ఫిర్యాదును నమోదు చేయాలని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఫైనల్ చేరిన అనంత రైజింగ్ స్టార్స్- ఏడిసిఏ సెక్రటరి మధు ఆచారి

మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకుంటున్న దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్,మే 19,ప్రభాతవార్త: అనంతపురం క్రికెట్ లీగ్ సీజన్-2 ఫైనల్స్‌లో అనంత రైజింగ్ స్టార్స్ .బి.గ్రౌండ్‌లో భారత సిక్సర్లు వర్సెస్ అనంత రైజింగ్ స్టార్స్ మధ్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచిన భారత సిక్సర్లు పిల్డింగ్ ఎంచుకున్నారు.అనంత రైజింగ్ స్టారన్స్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 137 పరుగులు చేశారు.అనంతరం భారత సిక్సర్లు 19 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేశారు. అనంత రైజింగ్ స్టార్స్ 35 పరుగుల తేడాతో గెలచి ఫైనల్స్‌కు చేరుకుంది.ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఎస్.కమిల్‌కు ఎం. కార్తీక్ గుగుల్ కమ్యూనికేషన్, రాజశేఖర్ రాష్ట్ర మాజి అటగాడు,డాక్టర్ సుప్రజా చౌదరి, వీ.బీమ లింగారెడ్డి,ఏడిసిఏ సంయుక్త కార్యదర్శి,ఎం.కమలాకర్ నాయుడు, రాష్ట్ర మాజి క్రీడాకారుడులు అందజేశారు.మధ్యహ్నం బి.గ్రౌండ్‌లో ఫ్యామి క్లబ్ వర్సెస్ యునైటెడ్ ఛాంపియన్స్‌ల మధ్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచిన ఫ్యామిలి క్లబ్ బ్యాటింగ్ ఎంచుకుంది.ఫ్యామిలి క్లబ్ 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేశారు.యునైటెడ్ చాంపియన్స్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 133 పరుగులు సాధించింది.ఫ్యామిక్లబ్ 23 పరుగుల తేడాతో గెలచి క్వాలిఫైయర్‌కు-2 అర్హత సాధించింది.ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆవార్డును యోగానందకు ఆర్డిటి డైరెక్టర్ ధశరథ్ ప్రధానం చేశారు. ఏడిసిఏ ఎక్స్ వైస్ ప్రసిడెంట్ ఎస్ఎల్ఎన్ ప్రసాద్,ఫ్యామిక్లబ్ రామంజి, యునైటెడ్ చాంపియన్ శ్రీనివాస బాబు,కోజ్‌లు పి.మహేశ్వర్, ఆర్.రుమార్, సలిమ్ మిలిక్,దాదా కలందర్ తదితరులు పాల్గొన్నారు.మ్యాచ్ ఆదికారులు బాలసుబ్రమణియన్, జి.అక్కులన్న,ప్రవీణ్ కుమార్,జి కార్తీక్,ఏ.మహేంద్ర కుమార్ (కామెంటర్).

అధిక రక్తపోటు నియంత్రణలో ఉండేలా ప్రజలు శ్రద్ధ వహించాలి

ప్రపంచ రక్తపోటు దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా సర్వేక్షణాధికారి డాక్టర్ మరియంబి

బళ్లారి, మే19, ప్రభాతవార్త: మానవుడి శరీరంలోని రక్తనాళాల్లో ప్రవహించే రక్తం సాధారణం స్థాయి కన్నా అధిక ఒత్తిడితో ప్రవహించే క్రియను అధిక రక్తపోటు (బి.పి.) అని చెబుతారని, అధిక రక్తపోటును దిన నిత్యం తీసుకోవాల్సిన ఆహార, శారీరక క్రియలతో అదుపులో ఉంచుకునేందుకు ప్రతిఒక్కరూ శ్రద్ధ కనబరచాలని జిల్లా సర్వేక్షణాధికారి డాక్టర్ మరియంబి తెలిపారు. జిల్లా పాలనా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా ఆరోగ్య- కుటుంబ సంక్షేమశాఖల సంయుక్తాధ్వర్యంలో రూపనగుడి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇబ్రహీంపురం గ్రామంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తపోటు ప్రధానంగా మనం తీసుకునే ఆహారం నుంచి కానీ, ఒత్తిళ్ల నుంచి కానీ ఇతర పద్ధతుల నుంచి కానీ వచ్చే అవకాశం ఉంది. ఆహారంలో ఉప్పు తక్కువగా ఉండేలా చూసుకోవాలి, ముఖ్యంగా ధూమపానం, మద్యపానం చేసేవారిలో బి.పి. స్థాయి హెచ్చుగా ఉంటుందని, కావునా బి.పి. నియంత్రణకు ధూమపానం, మద్యపానం ప్రియులు తమ వ్యసనాల నుంచి ముక్తి పొందాలని, అలాగే ఆహారంలో కొవ్వు పదార్థాలు లేకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో కార్యక్రమానికి హాజరైన సార్వజనికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఔషధాలను పంపిణీ చేశారు. జిల్లా ఎన్‌సీడీ సంయోజకులు డాక్టర్ జబీన్‌తాజ్, రూపనగుడి హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ చిత్రవర్ణేకర్, హెచ్ఐఓ వై.వీరారెడ్డి, ఆయుష్ వైద్యాధికారి తిప్పేస్వామి, దంత వైద్యురాలు డాక్టర్ ప్రియాంకరెడ్డి, సన్నదుర్గప్ప, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

24న డిసెట్ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

ఈ నెల 24న డిసెట్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు డిఈఓ బి.వరలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 344 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష హాల్ టికెట్‌